అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం 14 మే 2023

తిర్మన్‌పల్లిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిసినట్లు ఎంపిటిసి చింతల దాస్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ధర్పల్లి ప్రభాకర్,ఆలయ అభివృద్ధ కమిటీ చైర్మన్ చెక్ పావర్ ఎర్రోళ్ల సాయన్న తెలిపారు. చివరి రోజు శాశ్వత సభ్యులకు ప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలకు సహకరించిన గ్రామస్తులకు, యువకులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా,సతిష్, తోపాటు గ్రామ,అలయ అభివృద్ధి కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

నవతెలంగాణ-వర్ని

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విఠల్ కోరారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఈ నెల 28వ తేదీనా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ అటూ సినీ రంగంతో పాటు ఇటు సీఎంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశేష సేవలందించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తించి భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్

ఆటోడ్రైవర్‌లను సోదరభావంతో చూడాలి

- మై ఆటో ఈజ్ సేఫ్‌లో పోలీసులకు సూచించిన ఏసీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

పోలీస్ సిబ్బంది ప్రతి ఆటో డ్రైవర్‌ను సోదర భావంతో చూడాలని నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్ సూచించారు. ఆటో డ్రైవర్‌కు ప్రయాణికులే దేవుళ్ళని వారి సౌకర్యార్థం చక్కని విధులు నిర్వహించాలని అట్టి ప్రయాణికులకు గమ్యస్థానానికి చేర్చాలని ప్రతి ఆటో డ్రైవర్.. యూనిఫామ్ లేని పోలీసు అని, ఆటో డ్రైవర్ మంచి క్రమశిక్షణతో ఉండాలని చెప్పారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల రక్షణ కోసం మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో శనివారం నిర్వహించారు. నగరంలోని పలువురు ఆటో డ్రైవర్‌లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ మంచి ఫలితంతో ఇంటికి వెళ్లాలని, ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ మై ఆటో ఇస్ సేఫ్ నిబంధనలు పాటించాలని, మీ రక్షణ కోసం ఏర్పాటు చేశామని దీనికి ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ఉండడం వలన ఎలా ఎవ్వరు ఎలాంటి నేరాలు చేయకుండా కట్టడి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రయాణికులు కూడా సురక్షితంగా గమ్యాన్ని చేరుతాము అని నమ్మకం కలుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ స్టేషన్‌లలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆటో డ్రైవర్‌లు



పరేడ్‌గ్రౌండ్‌లో ఆటోలు

పంచాయతీ కార్యదర్శుల గోస

- క్రమబద్ధీకరణకు కొట్లాట
- తొలగిస్తామంటున్న సర్కారు
- సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ వీఓఏల సమ్మె

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



సమ్మెలో భాగంగా దీక్ష శిబిరంలో నినాదాలు చేస్తున్న జేపీఎస్‌లు..



కలెక్టరేట్ ఎదుట వీవోఏల నిరసన(ఫైల్)

ఓ వైపు తెలంగాణలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినప్పటికీ... ఒప్పందం ప్రకారం రెగ్యులరైజ్ చేయాల్సిన పంచాయతీ కార్యదర్శులను మాత్రం సర్కారు పట్టించుకోవడం లేదు. నాలుగేండ్లుగా కార్యదర్శులతో గ్రామ రూపురేఖలు మార్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి.. జాతీయ స్థాయిలో తెలంగాణకు అత్యుత్తమ అవార్డులు దక్కేలా కృషి చేసిన పంచాయతీ కార్యదర్శుల గోస పట్టించుకోవడం లేదు. 'మీరు ప్రకటించినట్టుగానే మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించండి సారూ' అన్న సర్కారు మాట లెక్క చేయడం లేదు. గత నెల 28వ తేదీ నుంచి పంచాయతీ కార్యదర్శులు విధులు వీడి సమ్మె బాట పట్టారు. ఇక తమ సమస్యలను పరిష్కరించాలని ఇటు ఐకేపీ వీఓఏలు సైతం మూడు రోజులుగా సమ్మె బాట పట్టారు.

జిల్లాలో ధర్నా చౌక్ మళ్లీ దద్దరిల్లుతోంది. పంచాయతీ కార్యదర్శుల నినాదాలతో హోరెత్తుతోంది. సమ్మెకు సంఘీభావంగా పలు రాజకీయ, ప్రజా సంఘాలు ముందుకు వస్తున్నాయి. అయితే జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 28వ తేదీ నుంచి సమ్మెలోకి దిగారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 809 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. 2019లో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందంపై జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేసింది. నాలుగేండ్ల ఒప్పందంపై 2019లో ఏప్రిల్ 11వ తేదీ నుంచి విధుల్లో చేరారు. నాలుగేండ్ల ప్రొబేషన్ కాల వ్యవధి ముగిసినప్పటికీ.. రెగ్యులర్ చేయడంలో మీనమేషాలు లెక్కిస్తోంది. ఒక్క నిజామాబాద్ జిల్లాలో మొత్తం 391 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులున్నారు. అలాగే 30 మంది ఔట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. ఇక కామారెడ్డిలో మొత్తం 418 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులుండగా.. మరో 51 మంది ఔట్‌సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. సర్కారు మాటకు కట్టుబడి పర్మినెంట్ చేయాల్సింది పోయి.. సమ్మె చేస్తారా? యూనియన్ పెట్టుకుంటారా? అని విధుల్లో నుంచి తొలగిస్తామని బెదిరించడం కొసమెరుపు.

ప్రొహిబిషన్ కాలం ముగిసినా క్రమబద్ధీకరించకుండా పంచాయతీ కార్యదర్శులను ఆందోళన బాట పట్టించిన ఘనత సర్కారుకే దక్కుతుంది. సర్కారు నిర్లక్ష్యంతో విసిగి వేసారి చివరకు సంఘం కట్టారు. సమ్మె చేపడుతున్నారు. విచిత్రం ఏమిటంటే దేశంలో ఐఎఎస్ అధికారులకు సైతం సంఘం ఉంది. అలాంటిది పంచాయతీ కార్యదర్శులకు సంఘం ఉంటే తప్పేంటి అన్న మాట వినిపిస్తోంది. ఇప్పటికే జిల్లాలో భయపెట్టి.. బెదిరించి ఉద్యోగాలు తొలగిస్తామని చెప్పి కొద్దిమందిని విధుల్లో చేర్చుకుంది. కానీ మెజార్టీ కార్యదర్శులు సర్కారు బెదిరింపులను లెక్కచేయకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ వీఓఏల సమ్మె...

పేద, నిరుపేద మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి అహోరాత్రులు శ్రమిస్తున్న ఐకేపీ వీఓఏలు సమ్మె బాట పట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమతో వెట్టిచాకిరీ చేయిస్తూ కనీస వేతనం ఇవ్వడం లేదని కన్నెర్ర చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో రెండు రోజులుగా విధులు విరమించి ఆందోళన బాట పట్టారు. ఈ నిరవధిక సమ్మె పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చొరవ చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. రాష్ట్ర సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో అన్నింటా తమ పాత్ర ఉన్నప్పటికీ.. సర్కారు తమను విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షన్, తడి పొడి చెత్త, హరితహారం, కంటి వెలుగు తదితర పథకాలు విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా జిల్లాలో మంత్రులు, ముఖ్యమంత్రి సభలు జరిగితే మహిళలను హాజరయ్యేలా చూడటం, సభలను విజయవంతం చేయడంలోనూ వీరే ముందుండే పరిస్థితి ఉంది. కానీ సర్కారు కనీస వేతనాలు ఇవ్వడం లేదు.

కాంటా అయినా తీసుకెళ్తలే

- లారీని అడ్డుకొని రైతుల నిరసన



లారీ ఎదుట పడుకొని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

నవతెలంగాణ-మాక్లూర్

రైతులకు పంట పండించడం ఒకెత్తయితే వాటిని సకాలంలో కాంటా వేయించి రైస్‌మిల్లుకు తరలించడం మరో ఎత్తు అయితుంది. ఇప్పటికే అకాల వర్షాలతో రైతులు నష్టపోగా.. తాజాగా కాంటా వేస్తున్నా రైస్‌మిల్లులకు ధాన్యం తరలించేందుకు లారీల కొరత వేధిస్తుంది. కాంటా వేసి పది నుంచి పన్నెండు రోజులవుతున్నా లారీలను మాత్రం పంపడం లేదు. దీంతో మనస్థాపానికి గురైన రైతులు మాణిక్ బండార్ శివారులోని 63వ జాతీయ రహదారిపై వెళుతున్న లారికి అడ్డంగా పడుకొని శనివారం నిరసన తెలిపారు. శనివారం అమ్రాద్ గ్రామానికి చెందిన కేతవాత్‌రవి, మూడు గోవింద్ అనే రైతులు తమ ధాన్యం తరలించాలని ఓ లారీని ఆపి దాని ఎదుట పడుకొని నిరసన వ్యక్తం చేశారు. కాగా ఆ లారీ వేరే రాష్ట్రానికి వెళ్తుందని అడ్డుకోవద్దని స్థానికులు సూచించడంతో లేచారు. తమ ధాన్యాన్ని సకాలంలో రైస్‌మిల్లుకు తరలించాలని రైతులు కోరుతున్నారు.

కేసీఆర్ పాలనలో అన్ని కులాలకు సముచిత గౌరవం



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

కేసీఆర్ పాలనలో అన్ని కులాలు,అన్ని వర్గాలు,అన్ని మతాలకు సమాన సముచిత గౌరవం లభిస్తోందని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని జిరాయత్ నగర్ కాలనీ కి చెందిన మైనారిటీ నాయకులు తమ సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ప్రకటిస్తూ శనివారం ఎమ్మెల్యే సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వారందరికీ జీవన్ రెడ్డి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ముఖ్యంగా మైనార్టీలకు అమలు చేస్తున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులమై తామంతా బీఆర్ ఎస్ లో చేరుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అన్ని రంగాల్లో వారి అభివృద్ధికి కృషి చేస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మంచి మనసుతో 2014 నుంచి మైనారిటీ సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు పెంచుతూ వస్తున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.1724.69 కోట్లు కేటాయించిందని తెలిపారు. పేద మైనారిటీ కుటుంబాల్లో పుట్టిన ఆడపిల్లల ఎదుగుదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, వారికి ఏడాదికి ఒక లక్షా25వేల రూపాయలు ఖర్చు చేస్తూ గురుకుల పాఠశాలల్లో చదివిస్తున్నట్టు తెలిపారు.

కొన్న వడ్లను వెంటనే మిల్లులకు పంపాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న సాగర్

కొనుగోలు చేసిన వడ్లను రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని, వర్షానికి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని నాందేవాడ రైతు సంఘం కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో అకాల వర్షానికి పంట నష్టం జరిగిందని, ప్రభుత్వమే లెక్కలెసి చెప్పిందని, ముఖ్యమంత్రి ఎకరానికి 10000 నష్టపరిహారం చెల్లిస్తానని చెప్పరాని, సర్వే చేసి రైతులకు నేరుగా వారి ఖాతాలో జమ చేయాలని అన్నారు. రాష్ట్రంలో కోటి టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు కానీ ఇప్పటికీ మందకోడిగా కొనుగోలు కొనసాగుతు న్నాయని అన్నారు. అకాల వర్షానికి వడ్లు కొనుగోలు కేంద్రం వద్ద పూర్తిగా తడిచిపోయి మొలకలు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నిజామా బాద్‌లో శనివారం అర్సపల్లి లో వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని, రైతులు రాస్తారోకో చేసినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అదే పరిస్థితి ఉందని, కొనుగోలు చేసిన వడ్లను కేంద్రం నుంచి వెంటనే తరలించాలని, తరుగు తీయకుండా నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు పెంచాలని, సంచులు, టార్పాలిన్‌లు, లారీల సమస్య లేకుండా చూడాలని అన్నారు. రైతులకు తరుగు పోను క్వింటాల్ కి 1600, 1700 మాత్రమే వస్తున్నాయని, రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాలు కలిసి రైతులను దోపిడీ చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన వడ్లను రైస్ మిల్లర్లకు వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగాధరప్ప, పల్లపు వెంకటేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తోగటి భూమన్న తదితరులు పాల్గొన్నారు.

వేతనం రూ.3900.. వెట్టిచాకిరే

- వీవోఏలకు కనీస వేతనం చెల్లించి వారి సమస్యలు పరిష్కరించాలి
- లేకుంటే పోరాటాలను ఉధృతం చేస్తాం
- సీఐటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్వీ రమ డిమాండ్



నినాదాలు చేస్తున్న వీవోఏలు, సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నెలంతా కష్టపడి పనిచేసినా కేవలం 3900 గౌరవ వేతనం చెలిలంచడం వెట్టిచాకిరి కిందకు వస్తదని రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ వీవోఏలకు కనీస వేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఐకేపీ వీవోఏల సంఘం సీఐటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్వి రమ డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద సమ్మెలో భాగంగా చేపట్టిన రిలే దీక్ష శిబిరాన్ని సందర్శించి వారితో మాట్లాడారు. 'రాష్ట్రంలో సెర్ప్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలతో 17,965 మంది వివో ఏలు పనిచేస్తున్నారు. పేద, నిరుపేద మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి అహో రాత్రులు శ్రమిస్తున్నారు. పేదలకు అన్ని రకాల రుణాలు ఇప్పించడం, తిరిగి బ్యాంకులకు జమ చేయడంలో తమ బాధ్యతను సమర్ధ వంతంగా నిర్వహిస్తు న్నారు. ఇంతటి కీలకమైన పనులు నిర్వహి స్తున్న ఐకెపి విఓఏల న్యాయ మైన డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 17వ తేదీ నుండి తెలంగాణ ఎ ఐకెపి విఓఏల ఉద్యోగుల (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక జరుగుతున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తున్నది. ఈ సందర్భంగా ఐకెపి కేంద్ర ప్రభుత్వ స్కీముల్లో భాగంగానే ఉన్నప్పటికీ బిజెపి ప్రభుత్వం ఈ పథకానికి తీవ్ర అన్యాయం చేస్తున్నది. నిధులు ఇవ్వడం లేదు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా తీవ్ర అన్యాయానికి గురైన ఐకెపి విఓఏల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణితో ఉన్నది. యూనియన్ రాష్ట్ర కమిటీ గత 9 సంవత్సరాలుగా అనేక రూపాల్లో ఆందోళన, పోరాటాలు, టోకెన్ సమ్మెలు నిర్వహించిన ప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి కనీస స్పందన లేదు' అని అన్నారు.

ఈ సందర్భంగా సీఐఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ఈ నిరవధిక సమ్మె పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని కోరారు. సమ్మె కొనసాగుతున్నంత కాలం సిఐటియు అనుబంధ యూనియన్లు, మండల, గ్రామస్థాయి సమన్వయ కమిటీలు సంఘీభావం తెలపాలని, సోదర ప్రజా సంఘాలు, ముఖ్యంగా మహిళా సంఘాలు సభ్యులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సంఘాల పుస్తక నిర్వహణ కోసం ఎంపిక చేసిన ప్రభుత్వం ఈరోజు ఎన్నో ఆన్‌లైన్ పనుల పేరుతో ఎస్‌హెచ్‌జి, వివో ట్రాన్స్‌క్షన్స్, ఎస్‌హెచ్‌జి, వివో అకౌంటింగ్, ఎస్.ఆర్.ఎల్.ఎ, వీపీఆర్పీలకే ప్రతిదీ ఇలాఎన్నో ఆన్‌లైన్ పనులు చేపిస్తుందని, దీంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం వివో ఏలకు ముందుండి ప్రజల వద్దకు తీసుకువెళు తున్నారని తెలిపారు. ఒక ఉద్యోగికి స్పష్టమైన జాబ్ చార్ట్ లేకపోవడం కేవలం ఐకెపి విఓఏలకే చెందుతుందని, వీరితో వెట్టిచాకిరీ చేయించుకోవడం అన్యాయమని అన్నారు. వీరికి వెంటనే కనీస వేతనాలు అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఐకెపి విఓఏల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరిట దోపిడీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

తరుగు పేరిట రైతులను దోచుకుంటున్నారని టీజేఎస్ నాయకులు నిజ్జన రమేశ్ అన్నారు. జన చైతన్య యాత్రను ఎల్లారెడ్డి మండలంలోని మల్లయ్య పల్లి, సత్లెల్లి, రేపల్లె వాడ గ్రామాల్లో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు సరిగా జరగటం లేదని సరైన సమయంలో లారీల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తరుగు పేరుతో సంచికి 3 కేజీల వరకు ధాన్యాన్ని రైస్‌మిల్లర్లు రైతుల నుంచి దోచుకుంటున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టి జె ఎస్ పార్టీ జిల్లా కన్వీనర్ లక్ష్మణ్ యాదవ్, ఫూల్ సింగ్ నాయక్,రమేష్ నాయక్,అజయ్,రైతులు ఆశన్న,లక్ష్మీయ్య లు పాల్గొన్నారు.

నగరంలో చైన్ స్నాచింగ్



సీసీ కెమెరాలో రికార్డు అయిన ఫుటేజీలో నిందితులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఆర్యనగర్ గూడెంకి చెందిన మేకల శ్రావణి అనే మహిళ నుంచి శుక్రవారం మధ్యాహ్నం బంగారు గొలుసు, చేతిలో సెల్ ఫోన్ ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు 4వ టౌన్ ఎస్సై సందీప్ తెలిపారు. ఘటనకు సంబంధించి వివరాలను శనివారం తెలియజేశారు. ఇద్దరు వ్యక్తులు వచ్చి చైన్‌స్నాచింగ్‌కు పాల్పడ్డట్టు తెలిపారు. సీసీ ఫుటేజీలో నమోదు అయిన వారి చిత్రలను విడుదల చేశారు.

రోజూ లాగే హౌజింగ్ బోర్డు కాలనీలో ట్యూషన్ చెప్పి నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో అమరవీరుల పార్కు వద్ద ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు యాక్టివాపై వచ్చి ఆమె చేతిలోని మొబైల్ ఫోన్, మెడలోని అర తులం బంగారు గొలుసు లాక్కుని వెళ్లారని తెలిపారు. శ్రావణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో నాలుగు షాపులు దగ్ధం



దగ్ధమవుతున్న దుకాణ సముదాయాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలో షార్ట్ సర్క్యూట్తో నాలుగు షాపులు దగ్ధం అయ్యాయి. ఈ ఘటన శనివారం ఉదయం జరిగింది. నగరంలోని బాబన్ సాహెబ్ పహాడ్ ప్రాంతంలో రోడ్డు వైపు ఉన్న స్క్రాప్ షాప్, మటన్ సెంటర్, చికెన్ సెంటర్, హెూటల్ కాలిపోయాయి. కరెంట్ షాక్ సర్క్యూట్ తో ఈ ప్రమాదం సంభవించినట్లు గుర్తించారు. అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను ఆర్పి వేశాయి. రోడ్డు పక్కన చిన్న షాపులను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్న చిరు వ్యాపారులు అగ్నిప్రమాదం కారణంగా రోడ్డున పడ్డారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని నాలుగు షాపులకు సంబంధించిన వారు కోరుతున్నారు.

పనికి తగ్గ ఫలితమేది..?

నవతెలంగాణ-వర్ని

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ల పని చేస్తున్న తమకు పనికి తగ్గ ఫలితం ఇవ్వడం లేదని, తమ సేవలను గుర్తించడం లేదని ఐకేపీ వీవోఏలు ఆవేదన వ్యక్తం చేశారు. వారు చేపట్టిన సమ్మె శనివారంతో 20వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వివోఏలు మాట్లాడుతూ ప్రభుత్వ పనులతో పాటు ఎన్నికలలో కూడా చెప్పిన పని చేస్తున్నామని, కొత్త సంఘాలను ఏర్పాటు చేసి గ్రామ సంఘాలను అభివృద్ధి చేస్తున్న తమకు పనికి తగ్గ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేసినారు. 20 రోజులకు చేరుకున్న తమ సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని రాష్ట్ర ప్రభుత్వం తమ సమ్మెను గుర్తించి తమ డిమాండ్లను అమలు చేయాలని కోరినారు.

అనిల్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-భీంగల్

ఈ నెల 9న పిడుగుపడి 40 గొర్రెల మృతి చెందగా తీవ్ర గాయాలపాలైన కర్రోళ్ల అనిల్ యాదవ్‌కు బీజేపీ జిల్లా నాయకుడు ఏలేటి మల్లీఖార్జున్‌రెడ్డి రూ.30వేలను ఆర్థికసాయంగా అందజేశారు. శనివారం పల్లికొండలోని వారి స్వగృహంలో అనిల్‌ను పరామర్శించి ఘటన గురించి అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించి ఆర్థికసాయం అందజేశారు.


ఆర్థికసాయం అందజేస్తున్న మల్లిఖార్జున్‌రెడ్డి

సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేములపల్లి సత్యం మృతి

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేములపల్లి సత్యనారాయణ శనివారం మృతి చెందారు. ఆయన మృతి తీరని లోటని మాజీ జెడ్పీటీసీ శంకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు, శ్రీనివాస్, మనోహర్ తదితరులు సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారని నాయకులు మాట్లాడుకున్నారు. కాగా ఆయన మృతితో మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



మతతత్వానికి వ్యతిరేకంగా

కన్నడ ప్రజల తీర్పు

- కర్నాటకలో విజయంపై నాయకుల సంబురాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

డిచ్‌పల్లి : మతతత్వ పార్టీని కన్నడ ప్రజలు బొందపెట్టి తీర్పునిచ్చారని ఇందల్‌వాయి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు ఎల్‌ఐసీ గంగాధర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడిన సర్కార్‌ను కూల్చి గద్దెనెక్కి ఐదేండ్ల పాలనలో అంతులేని అవినీతి మతతత్వం పెచ్చురిల్లడంతో అక్కడి ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కూలగొట్టి సరైన తీర్పునిచ్చారని వివరించారు. కర్ణాటక ఫలితాల అనంతరం శనివారం సాయంత్రం ఇందల్‌వాయి బస్టాండ్, అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు పేల్చి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు బీజేపీని తిప్పికొట్టారని, రాబోవు రోజుల్లో కేంద్రంలో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బీజేపీ అరచక పాలనకు అక్కడి ప్రజలకు ఇక నుంచి విముక్తి కలిగిందని వారు అన్నారు. తెలంగాణలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దేశ ప్రజలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని వారు అన్నారు. కార్యక్రమంలో కరుణాకర్, సుధాకర్, హబీబ్, నూరు పాల్గొన్నారు.

ఆర్మూర్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం పట్టణంలో టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించుకొని విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మార చంద్రమోహన్ మాట్లాడుతూ.. కర్ణాటక ప్రజలు బీజేపీ మతతత్వ ఎజెండాను పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, స్వయంగా ప్రధాని తన స్థాయిని మరిచి ఎన్నికల్లో భజరంగ్ బలి అనుకుంటూ ఓట్లు అడిగాడని అన్నారు. అనంతరం నాయకులు కోలా వెంకటేష్ మాట్లాడుతూ.. బీజేపీ పాలన అంతా అవినీతిమయంతో సాగిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబాగౌడ్, వెంకట్రాంరెడ్డి, విట్టం జీవన్, మీర్ మాజీద్, రవికాంత్‌రెడ్డి, అజ్జు, నీరజ్, ఫాయిమ్, మందుల పోశెట్టి, జిమ్మి రవి, కర్దం గంగాధర్, బట్టు శంకర్,మీసాల రవి, హబీబ్, ఉస్మాన్,పెద్ద పోశెట్టి, మెహబూబ్, బాల కిషన్, రమేష్, అఖిల్, అఫ్రోజ్, సల్మాన్,బబ్లు, సన్నీ వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోనూ అధికారంలోకి వస్తుందని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వినోద్ తెలిపారు. శనివారం కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన సందర్భంగా జక్రాన్‌పల్లి మండలంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు సంబురాలు నిర్వహించినట్టు వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి కూడా తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు చిన్నారెడ్డి, కాంగ్రెస్ యూత్ మండలాధ్యక్షులు సోప్పరి వినోద్, జిల్లా జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు అభి, మైనార్టీ మండలాధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి, ఆర్ఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు సువరి సుధీర్, ప్రశాంత్, చింటూ, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తెల్ల అన్న, హైమద్, సాగర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్ : కర్ణాటక రాష్ట్రంలో బంపర్ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు సుధాకర్ రావు, మాజీ ఎంపీపీ రాజేందర్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపి అత్యధిక స్థానాలు ఇచ్చారని భవిష్యత్తులో సైతం తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు సైతం బంపర్ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు, వడ్డే రవి, లక్ష్మణ్, మూసా, జబీర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి : కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం చౌరస్తాలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ ఆధ్వర్యంలో శనివారం టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని పెద్దఎత్తున సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి 136 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపు అందించినందుకు వారికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణాలో పార్టీ మరింత బలపడేందుకు ఇదో శుభసూచికమని అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి నర్సయ్య, ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు శిరసు రాకేష్, కుంట బాలు, రోహిత్, శ్రీకాంత్ గౌడ్, సుభాష్‌రెడ్డి, అబ్దుల్ హమీద్, పెద్ద బాలిరెడ్డి, జాన్ రెడ్డి, నాగరాజు, హజారే అనిల్, బాల నర్సయ్య, రమేష్ గౌడ్, కోతి నర్సారెడ్డి, తులసి రామ్, మంగిత్యా నాయక్, నానిరెడ్డి, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయంతో మాజీమంత్రి పూజలు..

బోధన్ : కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి బోధన్ పట్టణంలోని పెద్ద హనుమాన్ మందిర్‌లో శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం చారిత్రాత్మకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు.

కమ్మర్‌పల్లి : కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని 63వ నెంబర్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. టపాకాయలు కాల్చి, స్వీట్లు ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. దేశంలో బీజేపీ పార్టీ పతనం మొదలైందని అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో ఏలేటి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుంకెట రవి, జిల్లా కార్యదర్శి తక్కూరి దేవేందర్, కిసాన్ కేత్ మండలాధ్యక్షులు పడిగెల ప్రవీణ్, రాములు నాయక్, నిమ్మ రాజేంద్రప్రసాద్, సుంకెట బుచ్చన్న, గోపిడి లింగారెడ్డి, బోనగిరి భాస్కర్, కొమ్ముల రవీందర్, కుందేటి శ్రీనివాస్, సల్లూరి గణేష్ గౌడ్, కొమ్ముల రాజేందర్, అల్లకొండ రాజేష్, లింగమూర్తి, ఊట్నూర్ ప్రదీప్, కౌడ శైలేందర్, ఎడ్ల దీపక్ సాయి, రేగుంట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బొదిరె స్వామి ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెడుతూ ఆనందం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో విసుగెత్తిన కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కుంట రమేష్, జేజే నర్సయ్య, అనంతరావ్, గోపాల్‌నాయక్, నాగేంద్ర, జేమ్స్ మండల నాయకులు పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లి : కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు


నవీపేటలో..


బోధన్ : మాజీ మంత్రి పూజలు


ఆర్మూర్‌లో..


డిచ్‌పల్లి : ఇందల్‌వాయిలో నాయకుల సంబురాలు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మోర్తాడ్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. ఈ ఘటన మండలంలోని గాండ్లపేట గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్ఐ ముత్యంరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన అంబల్ల అర్జున్ మోర్తాడ్‌లోని చార్ బై బీడీ కంపెనీలో బీడీలు ఇవ్వడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి గోవర్ధన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మూడవ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి అయిదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్టు మూడవ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రద్ధానంద్ గంజిలో పేకాటాడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్ళగా.. శ్రద్ధానంద్ గంజ్‌లో పేకాటాడుతున్న ఐదుగురు పేకాటరాయుళ్లను పట్టుకొని, వారి వద్ద నుంచి రూ.1580 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టౌన్ 3 పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాటాడుతున్నట్టయితే మూడో టౌన్ ఎస్ఐ శ్రవణ్ కుమార్‌కు 8712659839 నెంబర్ ద్వారా లేదా డయల్ 100 ద్వారా తెలుపాలని సూచించారు.

పలుచోట్ల రూరల్ ఎమ్మెల్యే పర్యటన


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ముబారక్‌నగర్‌లో రూ.6 కోట్ల 54 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రయినేజీ పనులను టీఎస్ ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు, ఒలంపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ ముబారక్‌నగర్ 18వ డివిజన్‌లో కురుమగల్లి, ఇంద్రనగర్, ఎస్సీ వాడా, వీవీనగర్ బాలాజీనగర్, లక్ష్మీనగర్, లక్ష్మీప్రియనగర్-2 వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇతర పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ అనిల్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అనిల్, మండలాధ్యక్షులు మధుకర్‌రావు, ఆంజనేయులు, గంగాధర్‌రావు, ప్రతాప్‌సింగ్, ప్రతాప్, ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, రవి, రాజేష్, భోజాగౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'మై ఆటో మై సేఫ్టీ'పై ఆటో డ్రైవర్లకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సీఐ సైదా

నవతెలంగాణ-ధర్పల్లి

ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ధర్పల్లి సీఐ సైదా అన్నారు. శనివారం పోలీసులు, ట్రాన్స్‌పోర్టు అధికారులు సంయుక్తంగా ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిబంధనలకు మించి ప్రయాణికులకు ఆటోల్లో ఎక్కించవద్దని తెలిపారు. అలాగే ప్రతి ప్రయాణికునితో మర్యాదకరంగా ప్రవర్తించి, చిన్న పెద్ద, మహిళలకు తగిన గౌరవం అందిస్తూ సమాజంలో ఆటో డ్రైవర్లు అంటే మంచివారుగా పేరు సంపాదించాలని కోరారు. అలాగే రోడ్డుపై ప్రయాణించే సమయంలో ఎదురుగా వస్తున్న చిన్న పెద్ద వాహనాలకు పరస్పరంగా వారికీ దారి అందించాలని, ఆర్టీసీ బస్టాండుల్లో ఉన్న ప్రయాణికులను పిలుచుకపోవడం లాంటివి చేయకూడదని అన్నారు. గొడవలకు తావులేకుండా అందరితో స్నేహపూర్వకంగా మెదలాలని అన్నారు. మై ఆటో-మై సేఫ్టీ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం కూడా అదేనని అన్నారు. ప్రతి ఆటోకు మై ఆటో మైసెఫ్టీ స్టిక్కరును అతికించాలని చెప్పారు. ఈ స్టిక్కర్ నిజామాబాదు ట్రాఫిక్ పీఎస్‌లో సంప్రదించి తమ తమ వాహనాల ధ్రువపత్రాలు చూపించి స్టిక్కర్లు పొందాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ధర్పల్లి, సిరికొండ ఎస్ఐలు, ఆర్టీసీ కంట్రోలర్ సబ్బాని గంగాధర్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

పీసీసీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రేవంత్‌రెడ్డి యాదవ జాతికి క్షమాపణ చెప్పాలని యాదవ సంఘం, యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్, గొలుసు శ్రీనివాస్ యాదవ్ హెచ్చరిక చేయడాన్ని పీసీసీ సంయుక్త కార్యదర్శి బాస వేణుగోపాల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విక్కీ యాదవ్, కురుమ సంఘం నాయకుడు మహేష్ కురుమ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసలు పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను తాను మంత్రినని మర్చిపోయి తలకాయ లేని మంత్రిగా మాట్లాడారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాజ నరేంద్రగౌడ్, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, శోభన్, వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి


మాక్లూర్ : సమ్మెలో పాల్గొన్న వీవోఏలు.. కాంగ్రెస్ నాయకుల మద్దతు

నవతెలంగాణ-భీంగల్/మాక్లూర్

తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి పనికి తగిన వేతనం అందించాలని చేపట్టిన వీవోఏల సమ్మెకు సీపీఐ(ఎంఎల్) నాయకుడు రాజేశ్వర్ శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. మహిళ సంఘాల బలోపేతంలో నిరంతరం పనిచేస్తున్న వీవోఏలు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని, కనుక ప్రభుత్వం వారి శ్రమను గుర్తించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి సరైన వేతనం అందించాలని కోరారు.

వీఓఏలకు మద్దతిచ్చిన కాంగ్రెస్ నాయకులు..

మాక్లూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు చేపట్టిన వీఓఏల సమ్మెకు కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మద్దతు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులున్నారు.

అంబేద్కర్ విగ్రహా నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని లోలం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ డీకొండ సరిత సుధీర్, సర్పంచ్ మమత శేఖర్, ఉప సర్పంచ్ లక్ష్మీ జలంధర్, ఎస్సీ సంఘం పెద్దలతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏశాల కిషన్, కురమోహన్, కూర కిషన్, బెస్త సాయిలు, బలరాం, గంగాధర్, వెంకట్, రఘుపతి, మహేందర్, బాలకృష్ణ, హెల్పర్ గంగాధర్, యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

అమ్మకు వందనం

- బిజీ లైఫ్‌లో దూరమవుతున్న బంధాలు
- నేడు అంతర్జాతీయ మాతృ దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్


అమ్మ మొదటి గురువు. ప్రపంచాన్ని పరిచయం చేసి మంచి చెడులు చెప్పే తల్లి విలువ వెలకట్ట లేనిది. అలాంటి అమ్మను గుర్తించే రోజు మే రెండవ ఆదివారం నేడు. నేటి కాలంలో పని ఒత్తిడిలో కుటుంబాన్ని మరిచిపోతున్న క్రమంలో కనీసం మాతృ దినోత్సవం రోజైనా తల్లిని గౌరవించాలి. ఎంత కష్టమైనా పిల్లల భవిష్యత్తు కోసం జీవితాన్ని అంకితం చేస్తుంది మాతృమూర్తి. అలాంటి తల్లి ప్రత్యేకతను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పిల్లల కష్ట సుఖాలలో..

అమ్మకు గౌరవం తగ్గిపోతుంది. అమ్మ పిల్లల సుఖ సంతోషాలను కోరుకుంటుంది. అమ్మ కష్టాన్ని అందులోనే మర్చిపోతుంది. ఆమె కండ్లల్లో చూసే ప్రయత్నం కావాల్సింది చేసేవారు కరువైపోతున్నారు. అమ్మ రుణం తీర్చుకోలేనిది. నవమాసాలు మోసి పెంచి పెద్ద చేసేది అమ్మే. ఎన్ని కష్టాలు ఎదురైనా ఓర్పుతో సహనంతో భరిస్తూ కన్నవారి కోసం పరితపిస్తుంది తల్లి హృదయం. బుడిబుడి నడకల నుంచి బిడ్డ ఎదిగే వరకు ప్రతి అడుగులో తల్లి పడే కష్టం అంతో ఇంతో కాదు. పిల్లల ఎదుగుదలకు అభివృద్ధికి కష్టపడుతున్న తల్లికి ఎంత చేసినా తక్కువే. కడ శ్వాస వరకు పిల్లల ఎదుగుదలకే పరితపిస్తుంది. ఇంత చేస్తున్న తల్లికి ఇచ్చే గౌరవం తక్కువే. పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను మరిచే వారు నేటి సమాజంలో చాలామంది ఉన్నారు. తల్లిదండ్రుల రుణం వెలకట్టలేనిది. కనీసం వృద్ధాప్యంలోనైనా వారిని కష్టపెట్టకుండా మనసు నొప్పించకుంటే చాలు. నిరంతరం తన పిల్లల సుఖసంతోషాలను కోరుకుంటుంది తల్లి. లోకం మారిపోయిన అమ్మ మారదు. అమ్మ కోసం సంతానం కండ్లలో కాసింత నీళ్ల ఉంటే చాలు.

నేటి హైటెక్ మోజులో..

విడివిడి కాపురాలు వెలగబెడుతున్న సంతానం ఈ హైటెక్ మోజులో పడిపోయి ఒంటరి చేస్తున్నారు. అమ్మను వంతుల వారీగా వారి ఆలనా పాలనా చూస్తున్నారు. విదేశాలలో ఉంటున్న వారు ఉద్యోగాలు చేస్తున్న దంపతులు అయితే అమ్మను కేవలం తమ పిల్లల కేర్ టేకర్‌గా ఇంటి వాచ్‌మెన్‌గా అమ్మ సేవలను వినియోగించుకుంటున్నారు. పూటకు ముద్ద అన్నం సైతం కలిసి తల్లితో భోజనం చేసే సమయం ఇవ్వడం లేదు. అమ్మ పట్ల గౌరవం, ఆప్యాయత, ప్రేమ లేకుండా మానవత్వం లేకుండా వ్యవహరించే సంతానం సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుంది. పిల్లలు తమను పట్టించుకోవడం లేదని చెప్పుకునే పరిస్థితి కల్పిస్తున్నారు. ఇప్పటికైనా మదర్స్ డే నాడైనా తల్లులు ఏం కోరుకుంటారో వారికి ఏం కావాలో గమనించే దిశగా పయనిద్దాం.



సృష్టికి మూలం..



సమాజంలో తల్లికంటూ ప్రత్యేక గౌరవం ఉంది. సృష్టికి మూలం తల్లి నవ మాసాలు మోసి బిడ్డను కన్నప్పుడు తల్లికి పునర్జన్మ లభించినట్లే సమాజంలో తల్లి ప్రేమను మించి మరొకటి ఉండదు.

- డాక్టర్ ఎంసీ శేఖర్‌రెడ్డి, ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ఆర్మూర్.

వెలకట్టలేనిది తల్లి ప్రేమ



తల్లి ప్రేమకు ఎలాంటి కల్మషం ఉండదు. ఆ ప్రేమ వెలకట్టలేనిది. ఏమీ ఆశించకుండా ప్రేమను పంచేది అమ్మ. సృష్టిలో అమ్మను మించిన దైవం లేదు. - పండిత్ వినీత పవన్, మున్సిపల్ చైర్‌పర్సన్

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఆర్మూర్‌లో ఘనంగా నిర్వహించుకుందామని అడహక్ కమిటీ కోఆర్డినేటర్ కోయేడి నర్సింలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అరవింద్ కుమార్‌గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రెంజర్ల సురేష్, రఫిక్ ఖాన్, ప్రతాప్‌రెడ్డి, శంకర్ ముదిరాజ్, ఫిరోజ్, నరసయ్య, అశోక్, లక్ష్మీ యాదవ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని కారేపల్లి గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులకు బీజేపీ నాయకుడు మల్లీఖార్జున్‌రెడ్డి నిత్యావసర సరుకులను అందజేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల ఇంటి పైకప్పు పూర్తిగా దెబ్బతిని ఇంట్లోన్ని వస్తువులన్నీ వర్షపు నీటికి తడిసిపోయాయి. విషయం తెలుసుకున్న మల్లిఖార్జున్‌రెడ్డి శనివారం వారిని పరామర్శించి నిత్యావసర సరుకులను అందజేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు మూలిగే మహిపాల్, నర్సయ్య, ప్రవీణ్, సంధ్యరాజ్, బాబురావ్ తదితరులున్నారు.

ఆటో డ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



ఆటో డ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పవార్ గార్డెన్‌లో ఆటో డ్రైవర్‌లకు మై ఆటో ఈజ్ సేఫ్‌పై అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలను వివరించి ఆటో డ్రైవర్లు ఎలాంటి మాదక ద్రవ్యాలకు గంజాయికి బానిసలు కాకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో నార్త్, సౌత్ రూరల్ సీఐ నరహర, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ చందర్ రాథోడ్ నిజామాబాద్ రూరల్ ఎస్ఐ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

సీడీసీ చైర్మన్‌గా ఐరేని నర్సయ్య

- నియామక పత్రం అందజేసిన విప్ గంప గోవర్ధన్



నర్సయ్యకు నియామకపత్రం అందజేస్తున్న విప్

నవతెలంగాణ-దోమకొండ

చెరుకు అభివృద్ధి కమిటీ సీడీసీ అధ్యక్షులుగా (గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ) దోమకొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు ఐరేని నరసయ్య నియామకమైయ్యారు. శనివారం కామారెడ్డిలోని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ నివాసంలో నర్సయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించినందుకు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అన్ని వేళలో అందుబాటులో ఉంటానని సేవలు అందించేందుకు ముందుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తీగల తిరుమల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుగంద్ర మధుసూదన్ రావు, అంబర్‌పేట్ ఎంపీటీసీ ఫిరంగి రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, గౌడ్,చాట్ల రాజేశ్వర్, పోగుల మారుతి, లక్ష్మీ నరసింహులు, లక్ష్మీనారాయణ, కానుగంటి నాగరాజు, బత్తిని సిద్ధ రాములు, బొమ్మెర రాజయ్య, సబ్బని ధర్మపురి, బోగ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

బోరు తవ్వకం పనులు ప్రారంభం



పనులు ప్రరంభించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో పెద్దమ్మ ఆలయం వద్ద శనివారం గ్రామ సర్పంచ్ పద్మా గంగారెడ్డి బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. శెట్టిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు వారి ఆరాధ దైవమైన పెద్దమ్మ ఆలయ నిర్మాణం కొరకు సంఘం సభ్యులు శ్రీకారం చుట్టారు. నీటి వసతి లేకపోవడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించి పనులు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి రూప్‌సింగ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయకుడి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఐటెం శీను, కనకదుర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు విజయ్ కిషన్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫార్మర్ల చోరీలకు రైతులు అడ్డుకట్ట వేయాలి

నవతెలంగాణ-పిట్లం

ట్రాన్స్ ఫార్మర్‌ల చోరీకి రైతులు అడ్డుకట్ట వేయాలని ఎస్సై విజయ్ కొండ అన్నారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం పంట కోతలు పూర్తి అయిన నేపథ్యంలో పంట పొలాలలోని విద్యుత్తు ఫ్యాన్స్ ఫార్మర్ లు చోరీకి గురై రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అందుకుగాను ముందస్తు జాగ్రత్తగా గ్రామాల్లోని యువకులు, రైతులు బృందాలుగా ఏర్పడి గస్తీ నిర్వహించాలని సూచించారు. గతంలో మండలంలోని అనేక గ్రామాలలో రైతుల ట్రాన్స్ ఫార్మర్లు దొంగిలించబడ్డాయని అన్నారు. అందుకుగాను గస్తీ దళాలు రాత్రి వేళల్లో కాపలా కాయాలని సూచించారు. గస్తీ దళాలకు పోలీస్ , విద్యుత్తు శాఖల సహకారం ఉంటుందన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నేరాల నివారణకు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమన్నారు. నేరాల అదుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు.

మతతత్వ, అవినీతి పార్టీలకు సరైన తీర్పు

- కర్నాటక ఫలితాలపై కాంగ్రెస్ సంబురాలు
- రాష్ట్రంలో సైతం ఇవే ఫలితాలు వస్తాయని ఆశాభావం

నవతెలంగాణ-రామారెడ్డి/లింగంపేట్/ఎల్లారెడ్డి/పిట్లం/గాంధారి/నసురుల్లాబాద్/సదాశివనగర్

మతంతో రాజకీయం చేసే మతతత్వ పార్టీలకు, అక్రమాలకు, అవినీతికి పాల్పడే పార్టీలకు కర్ణాటక ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో మంచి బుద్ధి చెప్పారనిజిల్లా పరిషత్ లో లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో 136 ఎమ్మెల్యే సీట్లను సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలను చేసుకున్నారు. సీట్లు పంచి, టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ... కర్ణాటకలో వెలుబడిన ఫలితాలే., రాబోయే తెలంగాణ, దేశంలో జరిగే ఎన్నికల్లో వెలుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పోసానిపేట సర్పంచ్ గి రెడ్డి మహేందర్‌రెడ్డి, నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రామారెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల లక్ష్మణ్, నాయకులు చింతకుంట కిషన్, నామాల రవి, బి పేట నరసింహులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ :కాంగ్రెస్ పార్టీ గెలుపుతో లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి సంబురాలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ కర్ణాటక గెలుపు స్ఫూర్తితో రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయ అని అన్నారు.



నసురుల్లాబాద్‌లో..

ఎల్లారెడ్డి : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించటంతో ఎల్లారెడ్డి నియోజకవర్గ వర్గ ఇంచార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేపట్టారు. ఎల్లారెడ్డిలో బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడా తెలంగాణ కుటుంబ పాలనకు చరమాగీతం పాడి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నర్సింహులు, శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఆఫీజ్, భాస్కర్,రవి తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

పిట్లం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించడంతో పెద్ద ఎత్తున టపాసులు పేల్చి , మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కర్ణాటక సమీప రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో సైతం కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబిగే హన్మాండ్లు, మాజీ అధ్యక్షులు రాం రెడ్డి వకీల్ , బొడ్డ రాజు , మోహన్ రెడ్డి , సూరత్ వంత్ రెడ్డి , కష్టారెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ బాషీద్ , బుర్రెమ్ బాల్రాజ్ , ఇమ్రోజ్ , మహేందర్ , రాజశేఖర్ రెడ్డి , శివ పాటిల్ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గాంధారి :

మండల కేంద్రంలోని నెహ్రూనగర్‌లో టపాకాయలు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కామెల్లి బాల్‌రాజ్, లైన్ రమేష్, యం డి మదార్, బద్దం వెంకట్ రెడ్డి, మోహన్ నాయక్, గొల్లాడి గణేష్, అనిల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్‌లో కాంగ్రెస్ సంబరాలు

నసురుల్లాబాద్:

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు అత్యధిక విజయం సాధించడంతో నసురుల్లాబాద్, బీర్కూర మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేపట్టారు. నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట మండల పార్టీ అధ్యక్షుడు నందు పటేల్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. బీర్కూర్, కమప్ప చౌరస్తా వద్ద, బాన్సువాడలో అంబేద్కర్ చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు సంబరాలు చేసుకున్నారు. టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్, సర్పంచ్ సాయిలు, దామరంచ సొసైటీ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు యూసుఫ్, మండల యూత్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నర్సింగ్, మండల కార్యదర్శి శివప్రసాద్, కిసాన్ కేత్ అధ్యక్షులు మాడా విట్టల్, శాంతయ్య, శంకర్ నాయక్, మల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో టాపాసులు కాలస్తున్న నాయకులు

కాంగ్రెస్ సంబరాల

సదాశివనగర్:

మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు చేపట్టారు. మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. దర్మారావు పేట్, ఉత్నూర్, సదాశివనగర్, అడ్లూర్ ఎల్లారెడ్డి, కుప్రియాల్ తదితర గ్రామాల్లో సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, కోతి లింగారెడ్డి, శివపాటిల్, బాల్‌రెడ్డి, రాజుగౌడ్, నర్సాగౌడ్, బాల్‌రాజు రెడ్డి, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



లింగంపేట్‌లో



రామారెడ్డిలో



పిట్లంలో

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని కోమటిపల్లి గ్రామంలో శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. గ్రామ సర్పంచ్ సుగుణ రమేష్ గౌడ్ బావ ఎదురుగట్ల వెంకట్ గౌడ్ కూతురు ఎదురుగట్ల నవీన ఇటీవల అనారోగ్యంతో మతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆమె తండ్రిని కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. అలాగే వార్డు మెంబర్ తిరుపతి తండ్రి భీమయ్య ఇటీవల గుండెపోటుతో మతిచెందగా ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట లింగంపేట్ సొసైటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సిద్ధిరాంరెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్, మైనార్టీ నేత నయిం, ప్రధాన కార్యదర్శి అట్టెం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సాయిలు, పోతాయిపల్లి సర్పంచు లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-రామారెడ్డి

పేకాట ఆడుతుండగా, ఆరుగురు పేకాటరాయలను రెడ్ హ్యాండెడ్ గా, పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఇసన్నపల్లి గ్రామ శివారులో, పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు శనివారం పేకాట స్థావరంపై దాడి చేసినట్టు తెలిపారు. రూ. 13,370 సీల్ చేసి, ఆరుగురి పై కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. పేకాట ఆడటం చట్టరీత్యా నేరమని, ఎవరైనా పేకాట ఆడితే సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోపికంగా ఉంచుతామని తెలిపారు.

వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో శనివారం సాయంత్రం చోటుచేసకుంది. ఎస్ఐ రాజశేఖర్ వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన దాకురి అరుణ(40) ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు గాయపడింది. అప్పటి నుంచి అనారోగ్యానికి గురవుతూనే ఉండటంతో తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలో శనివారం తన కూతురు మార్కెట్‌కు వెళ్లగా.. ఇంట్లో ఎవరి లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జడ్పీటీసీ శంకర్ నాయక్, గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్‌తో కలసి గాంధారి పిఏసిఎస్ చైర్మన్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎన్ డిసీసీబి, ఐడిసిఎంఎస్ డైరెక్టర్ పెద్దబూరి సాయికుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర 1962 రూపాయలు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బజన్‌లాల్, ఏఎంసి వైస్ చైర్మన్ రెడ్డిరాజులు, ఎంపీటీసీలు తూర్పు రాజులు, పత్తి శ్రీనివాస్ ,కామెల్లి బాలరాజు , కో ఆప్షన్ సభ్యుడు ముస్తఫా, సొసైటీ డైరెక్టర్ గాండ్ల లక్ష్మణ్, ఏఎంసి డైరెక్టర్ ధోల్లు సాయిలు తదితరులు పాల్గొన్నారు

నేనంటే నేనే

- కాంగ్రెస్‌లో నేతల మధ్య సంఖ్యత కరువు
- తమకు తోచిన విధంగా ప్రచారం
- అయోమయంలో కార్యకర్తలు
- ఐక్యంగా ఉంటేనే కర్నాటక ఫలితాలు
- వచ్చే అవకాశం ఉందని భావన

నవతెలంగాణ-నసురుల్లాబాద్





పార్టీ బలోపేతం పేరుతో నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నాయకులను రాష్ట్ర పార్టీ సీనియర్లు ప్రోత్సహిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనంటే నేనే అంటున్నారు. దీనితో ఆశావాహుల సంఖ్య రోజరోజుకూ పెరిగి పోతుంది. కొందరు మాజీమంత్రి షబ్బీర్ అలీ గ్రూప్ కాగా, మరికొందరు రాష్ట్ర నాయకుడు మదన్మోహన్ రావు గ్రూప్ అని చెప్పుకుంటున్నారు. ఒకరు పోస్టర్లతో ప్రచారం చేసుకుంటుండగా.. మరొకరు పెళ్లి చేసుకునే వారికి ఆర్థిక సహాయం చేస్తున్నారు. మరొకరు బాధితులకు ఆర్థిక సాయం, ఇంకొకరు నాయకులు కానుకలు, ఇలా ఎవరికి నచ్చిన ఆ విధంగా ప్రచారం చేసుకుంటున్నారు. దీనితో కాంగ్రెస్ పార్టీలో ముసలం ఉన్నట్లు స్పష్టం అవుతున్నట్లు ఆ పార్టీ కార్యకర్తలే చెప్పుకొస్తున్నారు. ఐక్యంగా ఉంటే కర్నాటక ఫలితాలు రాష్ట్రంలో సైతం వచ్చే అవకాశం ఉందని, కావున నాయకులు ఐక్యతగా ఉండాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

బాన్సువాడ నియోజకవర్గంలో 9 మండలాలు ఉన్నాయి. ఎమ్మెల్యే టికెట్ నాకంటే నాకే వస్తుందని కొందరు ఇప్పటి నుంచి పోటీ పడుతున్నారు. దీనితో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు ఏర్పడడంతో కాంగ్రెస్ పార్టీ బలహీనత పడుతుందని పార్టీ సీనయర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో బాన్సువాడ నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులు ఆందోళన గురవుతున్నారు.

బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీగా కాసుల బాల్‌రాజ్ కొనసాగుతున్నారు. గత ఎన్నికల్లో ఆయన స్పీకర్ పోచారంపై పోటీ చేశారు. ఇక్కడ కొత్తగా మరో నేతలను తెరపైకి తేవడంతో స్థానికంగా గ్రూపు తగాదాలకు దారితీసినట్లయింది. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు గట్టి నాయకత్వం అవసరం కాగా, ఉన్న కాస్త క్యాడర్ గ్రూపులుగా విడిపోవడంతో పార్టీకి నష్టం వాటిల్లుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయ కులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బాన్సువాడలో కాంగ్రెస్ నాయకుల్లో గ్రూపు లు ఉన్నట్లు సమా చారం ఉన్నప్పటికీ వాటిని సరిదిద్దే ప్రయత్నం చేయక పోవడం లో కార్యకర్తల్లో నిరాశ వ్యక్తం అవుతుంది.

ఇంతకీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఎవరు ? అభ్యర్థి ఎవరు ? అంటూ వాళ్ళను వాళ్ళు ప్రశ్నించుకుంటున్నారు. బాన్సువాడ నియోజకవర్గం నికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రావడంతో కిందిస్థాయి కార్యకర్తలకు ఉత్సాహం కలిగినప్పటికీ నియోజకవర్గ స్థాయి సరైన నాయకులు లేకపోవడంతో నిరుత్సాపడుతున్నారు.

ఆశావాపుల సంఖ్య రోజరోజుకూ

ఇన్‌చార్జిగా బలరాజ్ కొనసాగుతున్నప్పటికీ.. మరో వ్యక్తులను తెరపైకి తేవడం స్థానికంగా ఆధిపత్య పోరుకు దారి తీస్తోంది. బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ కై ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఇందులో కాసుల బాల్ రాజ్, ఎలమంచిలి శ్రీనివాస్ , చందూరు శ్రీనివాస్ గౌడ్, మిర్జాపూర్ రామ్మోహన్, కునిపూర్ రాజారెడ్డి, ప్రతాప్ సింగ్, చందుర్ జడ్పిటిసి అంబర్ సింగ్, మాసాని శ్రీనివాస్‌రెడ్డిలు ఇప్పటి నుంచి గ్రూపులుగా విడిపోయి ఎవరికి నచ్చిన విధంగా వారు ప్రచారం చేసుకుంటున్నారు. ఆశావహులు వారి వారి బలాన్ని నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. సీనియర్ నేతల నిర్లక్ష్యం వల్ల బాన్సువాడ నియోజకవర్గాలో ఈ పరిస్థితి నెలకొంది. ఇలా కొత్త నేతలను తెరపైకి తెస్తున్న ఒకరిద్దరు సీనియర్ నేతలు నియోజకవర్గాల్లో తలెత్తుతున్న సమన్వయ లోపాన్ని కావాలనే సరిదిద్దడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి.

నేతల మధ్య సంఖ్యత కరువు..

బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల బాలరాజు ఏదైనా సభా సమావేశాలు నిర్వహిస్తే ఇందులో కొందరు ప్రధాన నాయకులు గైర్హాజరు అవుతుంటారు. బాన్సువాడ ఇంచార్జ్ తమకు సమాచారం ఇవ్వకపోవడం వల్లనే ఆయన సభ, సమావేశాలకు దూరంగా ఉంటున్నామని కొందరు నేతలు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గంలో గ్రూప్ లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర సీనియర్ నాయకులపై ఎంతైనా ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కుప్రియాల్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకునే సమయంలో వడదెబ్బ నుంచి తమను తాము కాపాడుకోవడానికి తగు ముందు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు నమోదు అయితున్న సందర్భంగా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంటి వద్ద ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. కావున రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతుధర పొందాలని సూచించారు. రైతుల కోసం సెంటర్‌ల వద్ద అన్ని వసతులు కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కమిలి నర్సింలు, మండల రైతుబంధు అధ్యక్షులు భూమిరెడ్డి, గ్రామ సర్పంచ్ సాయి రెడ్డి, రైతుబంధు జిల్లా డైరెక్టర్ భాస్కర్, గ్రామ రైతుబంధు అధ్యక్షుడు రాజిరెడ్డి, డైరెక్టర్ కష్టారెడ్డి, గంగమణి, రైతు నాయకులు బాపురెడ్డి, వెంకట్ రెడ్డి, భుజంగ రెడ్డి, బద్దం బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కష్టారెడ్డి, సంతోష్‌రెడ్డి, ప్రేమ్ కుమార్, సీఈవో బైరయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
4
ఆదివారం 14 మే 2023

దళిత రత్న అవార్డు గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణానికి చెందిన పలువురు దళిత సంఘాల సభ్యులు దళిత రత్న అవార్డులు పొందడంతో వారికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ శనివారం శాలువాతో సన్మానించారు. సన్మానం పొందిన వారిలో నీరడి రవి, యాదగిరి, సామి, రాజేశ్, శంకర్ ఉన్నారు. కార్యక్రమంలో శివాలయం చైర్మన్ బీర్యాకర్ బుజ్జి, బీఆర్ఎస్ యువ నాయకులు లోకం శ్రీనివాస్, శంకర్‌గౌడ్, రవి శంకర్‌గౌడ్, అడ్లూరి నరేష్, ప్రవీణ్ జాదవ్, సతీష్ చారి, సాగర్, కన్నుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాసెట్టి నరసయ్య సేవలు మరువలేనివి


నరసయ్యను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోటగిరి గ్రామానికి చెందిన మాసెట్టి నరసయ్య చేస్తున్న సేవలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ద్వారా నంది అవార్డు పొందడం అభినందనీయమని కోటగిరి పూర్వ విద్యార్థుల అధ్యక్షులు తాటి వీరేశం పేర్కొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థిగా బోధన్ ప్రాంతంలో వ్యాపారం చేస్తూ సమాజంలో తనవంతుగా వివిధ రకాలుగా సేవలందిస్తూ మన్ననలు పొందుతున్నారని కోటగిరి పాఠశాల పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. వారి సేవలు మరువలేవని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు గంగాధర్‌గౌడ్, కాయపల్లి లక్ష్మణ్, బర్ల సత్యం, నర్సింగరావు, కర్నే వీరయ్య, రాజేశ్వర్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శులను తొలగిస్తామనడం సరికాదు

- డీటీఎఫ్

నవతెలంగాణ-కంఠేశ్వర్/జక్రాన్‌పల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 16 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వారి సమస్యలు పరిష్కరించకుండా, వారు విధులలో శనివారం మధ్యాహ్నం 12 గంటలలోపు చేరనిచో ఉద్యోగం నుంచి తొలగిస్తామనడం అప్రజాస్వామికమని, ఆ చర్యలను డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) తీవ్రంగా ఖండిస్తుందని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రాజన్న అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పి.శంతన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రాజన్న మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకానికి, నోటిఫికేషన్ ఇచ్చి పోటీ పరీక్ష ద్వారా ఎంపిక కాబడిన అభ్యర్థులకు, వారిని ఉద్యోగంలోకి తీసుకునే ముందు సంఘాలలో చేరకూడదని, సమ్మెలు చేయమని హామీ తీసుకోవడం రెగ్యులర్ చేయమని అడుగకూడదని, ఇలా అనేక షరతులతో నియమించడం ప్రభుత్వం అప్రజాస్వామ్య వైఖరిని తెలుపుతుందన్నారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలనే రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం అనేక సందర్భాల్లో సమానపనికి సమాన వేతనం చెల్లించాలని ఇచ్చిన అనేక తీర్పులను కనీసంగా పరిగణలోకి తీసుకోకపోవడం, ఇది ఉద్యోగులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమేనన్నారు. వారు నియామకమై నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ వారిని రెగ్యులర్ చేయకపోవడం శోచనీయమన్నారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీలు దాదాపు 40 ప్రభుత్వ పథకాల అమలులో కీలక భూమిక పోషిస్తున్నందున వారి శ్రమను గుర్తించి వెంటనే వారిపై బెదిరింపు చర్యలు మానుకొని, వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డీటీఎఫ్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


కంఠేశ్వర్ : మాట్లాడుతున్న పి.శంతన్

జీపీ కార్యదర్శులను బెదిరించడం అమానుషం : ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు..

జక్రాన్‌పల్లి :గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులను ఉద్యోగాల నుంచి తొలగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 15 రోజులుగా సమ్మె చేస్తుంటే చెవిటి వానిలా ప్రవర్తించిన ప్రభుత్వం బెదిరింపులతో ఉద్యమాన్ని అణిచి వేయాలని చూడడం అవివేకమని ఆయన అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యల్ని పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను డిమాండ్ చేశారు. విధుల్లో చేరకపోతే ఉద్యోగులను తొలగిస్తామని జీవో జారీ చేయటాన్ని భారత ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని ఆయన తెలిపారు. కార్యదర్శులు ప్రభుత్వం పెట్టిన షరతులను ఒప్పుకున్నప్పటికీ నాలుగు సంవత్సరాలు గడిచిన రెగ్యులర్ చేయకపోవడం ప్రభుత్వ తప్పిదాన్ని ఎందుకు అంగీకరించడం లేదని ఆయన ప్రశ్నించారు?. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పోరాటమే వద్దనడం, బానిసల్లాగా బతకాలని చెప్పడం దుర్మార్గమని ఆయన అన్నారు. ప్రభుత్వం మొండి వైఖరిని వీడనాడి జూనియర్ కార్యదర్శులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జూనియర్ కార్యదర్శుల వల్ల గ్రామాల్లో 40 రకాల పనులు నిర్వహించి భారత ప్రభుత్వం చేత అవార్డులు పొంది, 317 జీవో విడుదల చేసి కార్యదర్శులను మానసిక ఒత్తిడితో కట్టడి చేయాలనే ఆలోచన సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యదర్శులు మనోధైర్యంతో ఉండి, పోరాడి ప్రభుత్వం మెడలు వంచాలని ఆయన సూచించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకొని, సమస్యకు పరిష్కారం చూపాలని దాసు డిమాండ్ చేశారు. కార్యదర్శుల సమ్మెకు సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తున్నామని దాసు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి గ్రామ ఇంచార్జి సర్పంచ్ రమావత్ రాజు హీర్యానాయక్ రూ.55,555/- రూపాయలను ధర్మకర్త లక్ష్మణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో కులమతాలకతీతంగా కలిసి నిర్మిస్తున్న శివాలయంలో తనవంతు సేవకోసం విరాళం అందించినట్టు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు. ఆలయ నిర్మాణంలో గ్రామంలోని ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, శ్రీనివాస్, నాగులు, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

20వ రోజుకు వీవోఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-ఎడపల్లి/ఆర్మూర్

ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) కార్యాలయం ఎదుట ఆయా గ్రామాల వీవోఏలు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీవోఏల మండలాధ్యక్షులు సుదర్శన్ మాట్లాడారు.. ఐకేపీ ఆధ్వర్యంలో గ్రామ వీవోఏలు క్షేత్రస్థాయిలో మహిళా సంఘాల అభ్యున్నతి కోసం తాము నిరంతరం పాటుపడుతున్నప్పటికీ ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. వీవోఏలకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం, ఉదయం నుంచి సాయంకాలం వరకు తాము విధులను అంకితభావంతో నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సేవలను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తమ వంతుగా పాల్గొంటున్నప్పటికీ వీవోఏల పట్ల తెలంగాణ నిర్లక్ష్యం చేయడం పట్ల మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పోచయ్య, యూసుఫ్, కుమ్మరి పుష్ప, సంధ్య సవిత, లత, మంజుల, స్వప్న, మహేశ్వరి, రాధ, మాధవి, గౌతమి, శోభ, అనురాధ, అనిత, గాయత్రిలతో పాటు ఆయా గ్రామాల వీవోఏలు సమ్మెలో కూర్చున్నారు. సమ్మెలో కూర్చున్న వీవోఏలకు ఓబీలు సైతం మద్దతు పలికారు. మద్దతు పలికిన వారిలో మండల సమైక్య అధ్యక్షులు, శ్రీదేవి ఉపాధ్యక్షురాలు హేమలత, కార్యదర్శి జ్యోతి, సహాయ కార్యదర్శి ఆసియా, కోశాధికారి పోషకలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు..

ఆర్మూర్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు గత 20 రోజులుగా తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్న ఐకేపీ వీవోఏలకు శనివారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మార చంద్రమోహన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వీవోఏలతో వెట్టి చాకిరీ చేయిస్తూ వారిని శ్రమ దోపిడీ చేస్తోందన్నారు. వారికి కనీస వేతనం ఇవ్వడం లేదని తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనం కూడా ఐదు ఆరు నెలలకోసారి అది కూడా పూర్తిగా కాకుండా సగం సగం ఇవ్వటం దుర్మార్గమన్నారు. సమ్మె చేయబట్టి 20 రోజులు అవుతున్నా వారిని చర్చలకు పిలవకపోవటం ఈ ప్రభుత్వ నియంత వైఖరికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ వీవోఏలకు పూర్తి మద్దతునిస్తుందని, వీరి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఒప్పుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కోల వెంకటేష్, సాయిబాబాగౌడ్, వెంకట్రాంరెడ్డి, విట్టం జీవన్, మీర్ మాజీద్, రవికాంత్‌రెడ్డి, అజ్జు, నీరజ్, ఫాయిమ్, మందుల పోశెట్టి, జిమ్మి రవి, కర్తం గంగాధర్, బట్టు శంకర్, మీసాల రవి, హబీబ్, ఉస్మాన్, పెద్ద పోశెట్టి, మెహబూబ్, బాల కిషన్, రమేష్, అఖిల్, అఫ్రోజ్, సల్మాన్, బబ్లూ, సన్నీ, వెంకటి తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్ : వీవోఏల సమ్మెకు కాంగ్రెస్ నాయకుల మద్దతు

మహిళలు విద్యార్థి దశనుంచే ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

- ఏర్గట్ల ఎస్ఐ రాజు


ఎస్ఐని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఏర్గట్ల

విశాఖపట్నంలో ఏప్రిల్ 29,30 తేదీలలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఏర్గట్ల మండల కేంద్రం నుంచి జపాన్ కరాటే షోటో ఫెడరేషన్‌కు చెందిన ముగ్గురు విద్యార్థినులు వివిధ కేటగిరీలలో పాల్గొని బంగారు పథకాలు సాధించడంతో ఎస్ఐ రాజు విద్యార్థినులకు మెడల్స్ వేసి శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడుల నేపథ్యంలో తమను తాము కాపాడుకోవాలంటే, విద్యార్థి దశ నుంచే తల్లిదండ్రులు వారికి కరాటే శిక్షణ ఇప్పించాలని కోరారు. ఇందులో భాగంగా కరాటే మాస్టర్ పసునూరి అవినాష్, సుధనవేణి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా

అధ్యక్షుడు వరదభట్టు వేణురాజ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజు అన్నారు. శనివారం కాంగ్రెస్ భవన్ ముందు నగర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల ఫలితాలు శనివారం విడుదలైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎంతో ఉత్సాహంతో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విక్కీ యాదవ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజు మాట్లాడుతూ.. బీజేపీ అవినీతిని, అక్రమాలను, మతం పేరుతో చేసే రాజకీయ కుట్రలను పసిగట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన కర్ణాటక ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నామని ఆయన అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా బీజేపీ ప్రజలను మోసం చేస్తుందని, ప్రతి వస్తువులపై జీఎస్టీ పెంచి సామాన్యుల జీవితాలను భారం చేసిందని, మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తున్న బీజేపీ దుర్బుద్ధిని ప్రజలు గమనించి, దేశం బాగుపడాలంటే కావాల్సింది అభివృద్ధి అని మతం పేరుతో చేసే చిల్లర రాజకీయాల వల్ల రాష్ట్ర ప్రజలకు గానీ, దేశానికి గానీ ఎలాంటి ప్రయోజనాలు ఉండవని భావించి కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేశారని ఆయన అన్నారు. రాజస్థాన్‌లో, చత్తీస్‌ఘడ్‌లో, ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించారని, ఇది దేశ అభివృద్ధికి మొదటి అడుగని, కర్ణాటకలో కాంగ్రెస్ విజయమనేది దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మొదటి అడుగు, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విక్కీ యాదవ్ మాట్లాడుతూ.. మొన్న రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, నేడు కర్ణాటక, రేపు తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరింత కష్టపడి తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని, రానున్న రోజుల్లో బీజేపీ రహిత దేశంగా భారతదేశాన్ని రూపొందిస్తామని, దేశమంతా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే వరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పీసీసీ సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్ యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రాజ నరేంద్రగౌడ్, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు వినయ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సంతోష్, విజయ్ పాల్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు నిఖిల్‌రెడ్డి, సయ్యద్ అష్రాఫ్, శివ, సందీప్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, జిందమ్ రథన్, ఇంజెమామ అహ్మద్, ఆర్య, రవితేజ, అనిల్, ప్రశాంత్, రాజేందర్, సాయిబాబా, అష్రఫ్, సునీల్, లక్ష్మణ్, సాయిలు, వినోద్, రూపేష్, కైసర్, ముష్కు పటేల్, నిఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.


విజయోత్సవ సంబురాల్లో పాల్గొన్న నాయకులు

బాధిత కుటుంబానికి బాజిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ముబారక్‌నగర్ 18వ డివిజన్ బీఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ గుండాల వెంకటేష్ మాతృమూర్తి అమ్మాయి ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మరణించిన విషయం తెలుసుకొని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ వారి ఇంటివద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు..

ముబారక్‌నగర్ 18వ డివిజన్‌లోని శ్రీ శివ సాయిబాబా ఆలయంలో టీఎస్ ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు, జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ఆలయంలో పూజలు చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే

ప్రజాసేవలో భాగంగానే మజ్జిగ కేంద్రాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించటంలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్సీ కవిత మరోసారి పెద్ద మనసు చాటుకున్నారని, మండుతున్న ఎండల నేపథ్యంలో వేసవి తాపం నుంచి ఉపశమనం కల్పించేందుకు ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాలను నిజామాబాద్ నగరంలో ఏర్పాటు చేయించినట్టు మేయర్ దండు నీతు కిరణ్ తెలిపారు. కంఠేశ్వర్‌లో మజ్జిగ కేంద్రాన్ని శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత స్వచ్ఛందంగా అందిస్తున్న సేవ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వారిని ఆదుకునేందుకు ఎప్పుడు ఎమ్మెల్సీ కవిత ముందు ఉంటారని చెప్పారు. ఇప్పటికే జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి పెద్ద మనసు చాటుకున్నారని తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో మండుతున్న ఎండల నుంచి ప్రజలకు ఉపశ మనం అందజేసేందుకు ప్రధాన కూడళ్లలో ఉచిత మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయించారని చెప్పారు. నిరంతరం ప్రజలకు సేవ కార్యక్రమాలు అందజేస్తూ అండగా ఉంటున్న ఎమ్మెల్సీకి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌కో మాజీ చైర్మన్ అలీమ్, బీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈగ గంగారెడ్డి, జాగృతి జిల్లా కన్వీనర్ అవంతి రావు, బీఆర్ఎస్ నాయకులు జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు.


మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మేయర్

శ్రీయుత గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జ్, నిజామాబాద్

ఐ.ఎ.నం. 634/2019
IN
ఓ.యస్.నం. 290/2019

మధ్య

శ్రీమతి అంకం ధరణి భర్త గంగ నర్సయ్య, వయసు: 30 సం.లు, వృత్తి: గృహిణి, నివాసము: ఇ.నం.1-12- 130/1ఎ/201, ప్రశాంతి హోమ్స్, శ్రీనగర్ కాలనీ, నిజామాబాద్.

మరియు

1. అంకం గంగ నర్సయ్య అలియాస్ ఎ.యల్. గంగ నర్సయ్య తండ్రి కీ.శే. అంకం శంకర్, వయసు: 37 సం.లు, వృత్తి: వ్యాపారం & ఫోటో స్టూడియో మరియు స్కూల్ భాగస్వామి, నివాసం: ఇ.నం. 1-66/16, ఎన్టీఆర్ కాలనీ, ధర్పల్లి గ్రామం, మండలం & జిల్లా నిజామాబాద్,
2. జోగిన్ పల్లి భూమాగౌడ్ తండ్రి శంకర్ గౌడ్, వయసు: 60 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నం. 2-33, గోవింద్ పల్లి గ్రామం, ధర్పల్లి మండలం, జిల్లా నిజామాబాద్.
3. బుక్కా అల్లడి శ్రీకాంత్ తండ్రి ధనంజయ్, వయసు: 39 సం.లు, వృత్తి: స్కూల్ యజమాని, నివాసం: ఇ.నం.9-149/ ఎ, ధర్పల్లి గ్రామం మరియు మండలం, జిల్లా నిజామాబాద్,
4. సోము రాజేశ్వర్ తండ్రి సడిపి రాజన్న వయసు: 37 సం.లు, వృత్తి: వ్యవసాయం, నివాసం:ఇ.నం. 8-4/2. ధర్పల్లి గ్రామం మరియు మండలం, జిల్లా నిజామాబాద్,
5. లాబిశెట్టి మహేష్ కుమార్ తండ్రి గంగాబాపు, వయసు: 37 సం.లు, వృత్తి: స్కూల్ భాగస్వామ్యం, నివాసం: ఇ.నం. 6-54, ధర్పల్లి గ్రామం మరియు మండలం, జిల్లా నిజామాబాద్,

పబ్లిక్ నోటీసు

ఇందు మూలముగా సామాన్య ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నాయొక్క క్లయింటు శ్రీమతి అంకం ధరణిగారు పైన తెలిపిన దావాలో ఐ.ఎ. (ఇంటరీం అప్లికేషన్) టైటిల్ యొక్క ప్రకటన (డిక్లరేషన్ ఆఫ్ టైటిల్) మరియు సదరు ఆస్తిని కబ్జానుండి స్వాధీనం చేసుకొనుటకు ఇట్టి కోర్టులో ప్రతివాదులకు వ్యతిరేకంగా పైన వేసిన దావా పూర్తి అయ్యేవరకు ఈ క్రింద తెలిపిన షెడ్యూలు ఆస్తిని అమ్మడం గాని, పట్టా మార్పిడిగాని, తాకట్టు పెట్టడం గాని మరియు ఎలాంటి లావాదేవీలు చేపట్టకూడదని తెలియజేయనైనది.

గౌరవపూర్వకమైన సదరు కోర్టువారు తేది: 17.03.2021 నాడు జారీచేసిన డాకెట్ ఆర్డర్ ప్రకారం ప్రతివాదులు నం.1 మరియు 5 గార్లు ఈ దావా పూర్తి అయ్యేవరకు ఈ కింద తెలిపిన ఆస్తిని ఇతరులకు అమ్ముటకుగాని, పట్టా మార్పిడిగాని, తాకట్టు వగైరా చర్యలకు పాల్పడకూడదని ఉత్తర్వులు జారీచేయడం జరిగినది.

SCHEDULE OF PROPERTY

Schedule-A

Land in Sy.No. 1154 Extent 0-40 gts situated at Dharpally(v) & (M), Dist Nizamabad leased out by (1) Joginapally Bhooma Goud (2) A.L.GangaNarsaiah to Bukka Alladi Srikanth through regd.lease deed bearing no.5226/2010 bounded on:
North:Agricultural land of C.Ganga Reddy
South:Agricultural land of Rama Rao
East: Agricultural land of vendor
West:Agricultural land of Kachakayala Chinna Narsaiah market value Rs. 1,00,000/-

Schedule-B

Land in Sy.No. 1154 Ex. 0-90 gts situated at Dharpally (v) & (M),Dist. Nizamabad purchased by (1) Sri A.L.Ganga Narsaiah & (2) Buka Alladi Srikant and Joginpally Bhuma Goud from Sri Kusa Chinna Linganna through regd.sale deed doct.no.5171/2010, bounded on;
North: Agricultural land of C.Ganga Reddy
South: Agricultural land of Rama Rao
East: Agricultural land of vendor
West: Agricultural land of Kachakayala Chinna Narsaiah market value Rs.2,25,000/-

Schedule-C

Land in Sy.No. 1189/C Ex. 0-10 gts situated at Dharpally(v) & (M). Dist Nizamabad purchased by Joginipally Bhuma Goud and Ankam Limbaiah Ganga Narsaiah from Hussain Bee through regd.sale deed no.2601/2014 market value Rs.2,50,000/- bounded on:
North: Agricultural land of C.Ganga Reddy
South:Agricultural land of Rama Rao
East: Agricultural land of vendor
West: Agricultural land of Kachakayala Chinna Narsaiah

Schedule-D

Open Plot in Sy.No. 1231/H Ex 122.19 sq.yards situated at Gramakantam, Dharpally (v) & (M), Dist. Nizamabad purchased by Ankam Limbaiah Ganga Narsaiah from Abdul Gani through regd.sale deed no. 10664/2018 market value Rs.36,657/-bounded on
North: Road
South:Road
East: open place of N.Gangadhar & V. Venkat Goud
West: road

Schedule-E

Open Plot in Sy.No. 1240/A1 Ex. 171.11 sq.yards situated at Gramakantam, Dharpally (v) & (M), Dist. Nizamabad purchased by Ankam Limbaiah Ganga Narsaiah from Y. Yadaiah vide regd.sale deed no. 2305/2018 bounded on
North: 20' road
South: open place of Ramchander Goud
East: Land of B.A.Srikanth
West: House of Yadaiah market value Rs.51,333/-

Schedule-F

Open Plot in Sy.No. 1189/C Ex. 486.4 sq yards situated at Gramakantam, Dharpally (v) & (M), Dist.Nizamabad purchased by Joginipally Bhuma Goud & Ankam Limbaiah Ganga Narsaiah from Bukka Alladi Dhananjay vide regd.sale deed no. 1431-2016 market value Rs. 1,45,920/- bounded on

Plot No. 1
North: open plot of Md.Imamuddin
South 18' road
East: Open land of J.Bhuma Goud
West: Plot No.2

Plot No. 4
North: 18' road
South: open land of G.Peddulu
East: Land of J.Bhuma Goud
West: Plot No.3

Schedule G

Open Plot in Sy.No. 1189/C Ex. 485.11 sq.yards situated at Gramakantam, Dharpally (v) & (M), Dist Nizamabad purchased by Ankam Limbaiah Ganga Narsaiah from Gurram Peddulu vide regd.sale deed no.6929/2015 bounded on
North: Land of vendor
South: Sub station
East: Land of vendor
West: road
market value Rs. 1,45,533/-

Schedule H

Open Plot bearing No. 13 in Sy Nos. 1212, 1213/A, 1213/C, 1213/E, Ex. 217 sq.yards situated at Gramakantam, Dharpally (v) & (M), Dist. Nizamabad purchased by Ankam Limbaiah Ganga Narsaiah and Somu Rajeshwar from Gunduka Satyanarayan vide regd.sale deed 1663/2018 market value Rs.65,100/- bounded on
North: 18' wide road
South: Land of N.Chinna Chinnaiah
East: Plot Nos. 1 & 3
West: House of Abdul Gaffar

Schedule I

Land in Sy.No. 1240/A, 1241/C, Ex. 0-17.75 gts situated at Dharpally (v) & (M). Dist. Nizamabad purchased by Ankam Limbalah Ganga Narsaiah from Agyala Gangadhar vide regd.sale deed 173/2015 bounded on:
North: Land of Ramadugu Sailu
South: Land of Agyala Gangadhar
East: Road
West: Land of M.Nagabhusanam market value Rs.4,43,750/-

Schedule.J

Open Plot bearing No.121 G.P.No. 1/66/16 Ex 144 sq.yards situated at Gramakantam, Dharpally (v) & (M), Dist. Nizamabad gifted by Smt. Ankam Narsubai to Ankam Ganga Narsaiah vide regd.gift deed no. 366/2009. bounded on
North: Plot of A.Ramavva
South: House of M.Gangavva
East: G.P.road
West: House of Konda Ashok market value Rs.43,200/-

Schedule K

Land in Sy.Nos. 1239/A/2, Ex Ac 1-00 gts situated at Dharpally (v) & (M), Dist.Nizamabad purchased from Syed Sajid Ahmed, Syed Sadath Ahmed, Syed Sayeed Ahmed and Syed Abhid Ahmed by Joginipalli Bhooma Goud, Ankam Limbaiah Ganga Narsaiah, Buka Alladi Srikanth and Labhishety Mahesh Kumar vide regd. Sale deed no.6539/2017 bounded on
North: Land of others
South: Land of Nara Goud
East: Land of M.Ashalu
West: Land of others Market value Rs.1,00,000/-

Schedule - L

Open Plot in Sy.No. 1195 Extent 177.29 sq.yards situated at Gramakantam, Dharpally (v) & (M), Dist.Nizamabad market value Rs.53,187/- purchased by Ankam Limbaiah Ganga Narsaiah through regd. Sale deed bearing no. 5007/2018 from Sakali Peddolla Velpur Gangavva bounded on:
North: Land of neighbours
South: -20' wide road
East: Plot No.5
West: Land of neighbours

Therefore, the interested and intending purchasers of the above property are informed through this Public Notice not to purchase any of the above Schedule properties. from the respondents/defendants in the said Suit, and if inspite of this Notice, if any one purchases any of the properties of properties, he/she shall be doing so at his/her own risk of all the costs and consequences incidental thereto.

YERRAM GANAPATHI,
YERRAM VIGNESH,
Advocates, Nizamabad